RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 49 పేజీలు: 08 ఆదివారం 03 ఆగస్టు 2025

# నువ్వో లిల్లీపుట్

## ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ కవిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి.కవిత ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై నల్గొండకు చెందిన నేత వ్యాఖ్యలు చేయడం వెనకాల బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేత ఉన్నారని బాంబు పేల్చారు. అంతే కాకుండా.. నల్గొండలో పార్టీ ఓడిపోవడానికి కారణమైన వ్యక్తి ఈ రోజు నా గురించి కాంట్రవర్సీగా మాట్లాడితే.. బీఆర్ఎస్ సోదరులు స్పందించక పోవడం బాధకరమన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డను పట్టుకుని మాట్లాడుతుంటే.. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.తన లెటర్ లీకేజీ వెనుకాల కూడా కొంత మంది కుట్రలు ఉన్నాయన్నారు. జగదీష్ గతంలో కవితపై చేసిన వ్యాఖ్యలపై కవిత కౌంటర్ లు ఇచ్చారు . కేసీఆర్ పెట్టిన దయ వల్ల పార్టీలో ఉన్న విషయం గుర్తు పెట్టుకొవాలన్నారు. నల్గొండలో పార్టీ ఓటమికి కారణమైన లిల్లిపూట్ నేత తన గురించి మాట్లాడటం హస్యాస్పదం అన్నారు. తనకు సీఎం రమేష్ తెలుసని.. ఇలాంటివన్ని బైటికొస్తాయని, ఇంటి ఆడబిడ్డమీద నీచమైన మాటలు మాట్లాడి బహిర్గతం చేసి, దీనిపై రాజకీయాలు చేస్తున్న వారి విషయాలు బైటకు వస్తాయన్నారు.





## పదవి మారినా నేను మారను

ప్రజా గొంతుక డెస్క్ "కేంద్ర మంత్రిగా ఉన్నా లేకున్నా నేను మారను. నేను ప్రజల మనిషిని. నాపై వచ్చే అవాస్తవాలను ప్రచారం చేయొద్దని కోరుతున్నా" అంటూ బండి సంజయ్ స్పష్టంగా చెప్పారు.

## 300 మీటర్ల లోయలో పడిపోయిన జేసీబీ



ప్రజా గొంతుక డెస్క్ హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో ఘోర ప్రమాదం జరిగింది.రోడ్డు పనులు చేస్తున్న ఓ జేసీబీ..పల్టీలు కొడుతూ దాదాపు 300 మీటర్ల లోతు గల లోయలో పడిపోయింది.

# రష్యాలో మళ్లీ భూకంపం

ప్రజా గొంతుక డెస్క్ రష్యాలోని మరోసారి భారీ భూకంపం సంభవించింది. ఆదివారం కురిల్ దీవుల్లోని రిక్టర్ స్కేల్పై 7.0 తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో రష్యాలో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి.పలు నగరాల్లో భవనాలు ఉగినట్లు రష్యా స్థానిక మీడియా వెల్లడించింది. ప్రజలు భయంతో ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది.



# వంద సీట్లు గెలుస్తాం

ప్రజా గొంతుక డెస్క్ సంక్షేమమే ప్రధాన ధ్యే యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 100 సీట్లు గెలుచి మళ్లీ అధికా రంలోకి వస్తామని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని సీట్లూ కైవసం చేసుకుంటా మని ధీమా వ్యక్తంజేశారుమళ్లీ తనకు జన్మంటూ ఉంటే ఆదివాసీగానే పుట్టాలని కోరుకున్న దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలు, ప్రజలతో ఎప్పుడూ దగ్గరగా ఉంటే వారి సమస్యలు ఎక్కువగా పరిష్కరించవచ్చన్న తమనేత రాహుల్‌గాంధీ ప్రేరణతో కాంగ్రెస్‌ప్రభుత్వం పని చేస్తోందని పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు






# 15 నుంచే ఫాస్టాగ్ యాన్యువల్ పాస్

ప్రజా గొంతుక డెస్క్ నేషనల్ హైవేలపై జర్నీ చేయాలంటే టోల్ ఫీజు చెల్లించాల్సిందే. టోల్ ఫీజ్ కట్టకుండా జర్నీ చేయలేం. అయితే గతంలో టోల్ గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో కేంద్రం ఫాస్టాగ్ ఆప్షన్ తీసుకొచ్చింది.ఫాస్టాగ్ ఉంటే చాలు.. టోల్ గేట్ల దగ్గర ఎక్కువసేపు ఆగాల్సిన అవసరం లేకుండా రయ్ మని వెళ్లొచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ స్కీమ్‌లో కేంద్రం ఎన్నో మార్పులు చేసింది. ఫాస్టాగ్ యాన్యువల్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఆగస్టు 15 నుంచి ఇది అందుబాటులోకి రానుంది.

## రాష్ట్రపతిని కలిసిన మోదీ, అమిత్‌షా



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఒకరి తర్వాత మరొకరు రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం నాడు సమావేశమయ్యారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి ఆదివారం సమావేశమైనట్లు రాష్ట్రపతి భవన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. ఆ తర్వాత కొద్ది గంటలకే మళ్లీ రాష్ట్రపతి భవన్ మరో ట్వీట్‌లో హెూం మంత్రి అమిత్‌షా రాష్ట్రపతిని కలుసుకున్నట్టు వెల్లడించింది.




## ఏఐతో రిజిస్ట్రేషన్లు, లైసెన్స్‌ల జారీ!

ప్రజా గొంతుక డెస్క్ ఆర్టీఏ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీకి ఏజెంట్ల వ్యవస్థ లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐని వినియోగించాలని రాష్ట్ర రవాణాశాఖ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది.రాష్ట్రంలోని 62 ఆర్టీవో కార్యాలయాలు ఏటా సుమారు 36 లక్షల వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేస్తున్నాయి. వీటిలో ఎక్కువ శాతం ఏజెంట్ల ద్వారానే జారీ అవుతున్నాయి. దీంతో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి.



## తెలంగాణ లో వర్షాలు

ప్రజా గొంతుక డెస్క్ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ అంచనా వేశారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో వారం రోజులు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడతాయని అంచనా. అలాగే, గాలి వేగం గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చునని చెప్పారు. ముఖ్యంగా ఆగస్టు 5 నుంచి 7 తేదీల మధ్య భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. .

# మందుల ధరల తగ్గింపు..



ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సంతోషకరమైన వార్త అందించింది. డయాబెటిస్, గుండె జబ్బులు, అధిక రక్తపోటు (హైబీపీ), దీర్ఘకాలిక నొప్పుల వంటి వ్యాధుల చికిత్సకు అవసరమైన మందుల ధరలను తగ్గించే కీలక నిర్ణయం తీసుకుంది.నిర్ణయం ద్వారా లక్షలాది మంది రోగులకు ఆర్థిక భారం తగ్గనుంది, వైద్య సేవలు మరింత సులభతరం కానున్నాయి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 04 ఆగస్ట్ 2025



# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత అన్న ఎమ్మెల్సీ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోనీ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడుతూ.... శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వేద పండితుల ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, బాలాజీ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, సీనియర్ నాయకులు దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల బాబు, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ, మహిపాల్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్లు కామేశ్వర రావు, సోమరాజు, నాయకులు బంటి, బాబీ, ప్రభాకర్ రావు భూషణ్, గోపి, లక్ష్మణ్, కోటయ్య, దిలీపు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస పట్టదాయేబి రాష్ట్ర ప్రభుత్వానికి

**మందా సైదులుసిపిఎం మధిర మండల కార్యదర్శి. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు**



మధిర మండలం తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో కట్టలేరుపై ఏర్పాటుచేసిన లిఫ్ట్ మరమ్మత్తులు చేయించి రైతాంగానికి ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానిక రైతులు సిపిఎం పార్టీ చేసిన విజ్ఞప్తి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఉన్నది అని సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు అన్నారు. సుమారు 400 ఎకరాల భూమి రెండు పంటలు సాగుకు అవకాశం ఉన్న విషయాన్ని బహిరంగంగా ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిపై అధికారులు ప్రజాప్రతినిధుల నుండి కనీస స్పందన లేకపోవడం రైతాంగం పట్ల ప్రభుత్వ బాధ్యత లో నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. అధికార పార్టీ నాయకులు మని గొప్పలు చెప్పుకునే నాయకులు కు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ను పునరుద్ధరణ చేయటం ఇష్టం లేదా? అనే విషయం స్పష్టం చేయాలి అని డిమాండ్ చేశారు. తొర్లపాడు నుండి కట్టలేరు వరకు సిసి రోడ్డు నిర్మించాలి.రైతులు తొర్లపాడు రోడ్డు నుండి పొలాల వరకు వెళ్లడానికి రోడ్డు గుంతల మయం అయిందని ఆ రోడ్డును వెంటనే మంజూరు చేసి పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. రైతులు వ్యవసాయ పనులు రీత్యా కట్టలేరు వరకు వెళ్లడానికి రావడానికి ట్రాక్టర్లు అరకలు పశువులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకుంటే రైతుల స్పందించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ రోడ్డు పరిశీలన కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య ఎర్రుపాలెం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ గంగనబోయిన శివ కాశిబోయిన శ్రీనివాసరావు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వివిధ కాలనీల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కు విజ్ఞప్తులు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు ఎచ్ఏఎల్ కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, నిజాంపేట్,దేవభూమి నగర్,సూరారం అరవై గజాలు,షిరిడిహిల్స్ కాలనీవాసులు డ్రైనేజీ,రోడ్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం చిత్తారమ్మ దేవిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అర్చకుల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎచ్ఏఎల్ కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్,నిజాంపేట్, దేవభూమి నగర్, సూరారం అరవై గజాలు, షిరిడిహిల్స్ కాలనీవాసులు వారి వారి కాలనీలలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గం అభివృద్ధికి ప్రతినిత్యం పనిచేస్తానని, ప్రజలకు సేవ చెయ్యడం నా కర్తవ్యం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు,అభిమానులు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కొంపల్లి మున్సిపాలిటీలో ప్రణాళికబద్ద అభివృద్ధి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 ( ప్రజా గొంతుక ) కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్వేతా శుభం అపార్ట్మెంట్స్" ముఖద్వారం ను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం శు భసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెట్టును నాటారు.అనంతరం మాట్లాడుతూ.... కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి, డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# దౌల్తాబాద్ లో గులాబీ జెండా ఎగుర వేస్తాం...

బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు అమ్రాది జగదీష్ ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు03// హత్నూర:రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటి మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ లో గులాబీ జెండా ఎగుర వేస్తాం అని బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు అమ్రాది జగదీష్ అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటి మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ లో గులాబీ జెండా ఎగుర వేస్తాం అని ఆయన ధీమా వ్యక్తంచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలల కాలం గడిచిన అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.రైతులకు రైతు భరోసా, రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాఫీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ నమ్మడం లేదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ దౌల్తాబాద్ తో పాటు మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో ఘన విజయం సాధిస్తుందని ఆయన ఆశా బావం వ్యక్తం చేశారు.కావున బి ఆర్ ఎస్ పార్టీ నాయకులం కార్యకర్తలందరం కష్టపడి పని చేసి పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.



# ఢిల్లీ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవం.

**భోమారం చౌద్దరి ఆధ్వర్యంలో స్వీట్ హౌస్ ఏర్పాటు. పేద పండితులు శ్రీ హర్ష ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు.ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్.**

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 03: మెదక్ జిల్లా శివంపేట మండలం పరిధిలోని చిన్నగొట్టుముక్కల చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ స్వీట్ హౌస్ ను ఆదివారం రోజున ప్రారంభోత్సవ కార్యక్రమానికి శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేయడం జరిగింది. స్వీట్ హౌస్ యజమాని భోమారం చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. సరసమైన ధరలకు, వివాహాది శుభకార్యాలకు, ఆర్డర్లపై రకరకాల వెరైటీల స్వీట్లు తయారు చేయబడునని స్వీట్ హౌస్ యజమాని తెలిపారు. ఈ కార్యక్రమానికి చిన్నగొట్టుముక్కుల గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, మాజీ ఎంపిటిసి నువ్వుల దశరథ, రాజేంద్ర నాయక్, నర్సింగ్ రావు, జంగం వెంకటేష్, బోలా ఆంజనేయులు, మల్లవరం భాస్కర్ రెడ్డి గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వినియోగదారులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 95872 27908, 99827 82990.



# సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను ప్రారంభించారు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని చెప్పవచ్చు. మీ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయి. ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు ముందుకు రావాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టకల్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహా, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వృద్ధుల వికలాంగుల మహాగర్జనకు

## మద్దతు తెలిపిన బేడ బుడజంగాల నాయకులు

గొల్లపల్లి మండలం ఆగష్టు 3 ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్) జగిత్యాల పట్టణ కేంద్రంలో బేడా బుడగ జంగాల కాలనీలో సంఘం పెద్దలు తిరుమాలయ్య సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన



వికలాంగుల6000, చేయూత పెన్షన్ దారుల4000 పెన్షన్,ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 2ఏళ్లు గడుస్తున్న అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆగష్టు 6న జగిత్యాల వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల మహా గర్జన సన్నాహక సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా మద్దతు తెలిపిన బేడ బుడగ జంగాల సంఘాల నాయకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, నియోజికవర్గ కో ఇంచార్జి, పొడేటి సునీల్ బేడ బుడగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

## కే స్టైల్ మెన్స్ హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవం

# చేసిన ఆఫీస్...అబ్దుల్ వహీద్ సాబ్

నల్గొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:03 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డు సాయిబాబా గుడి ఎదురుగా కే స్టైల్ మెన్స్ హెయిర్ సెలూన్ ను ఈరోజు ప్రారంభించడం జరిగినది. ఇట్టి ప్రారంభోత్సవానికి హాలియా పట్టణ మైనారిటీ



మత పెద్దలు మైనారిటీ సోదరులు తదితరులు కలిసి ప్రారంభించడం జరిగినది...ఇట్టి కార్యక్రమంలో మసీద్ మౌలానా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు మొహమ్మద్ సలీం, పెద్ద మసీద్ అధ్యక్షులు షేక్ అజిముద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజత్ ఖాన్,రషీద్, సులేమాన్ ఖాన్, మహమూద్, షేక్ బాబా, ఖలీల్, షాప్ ప్రొప్రైటర్ ఆరిఫ్, వెటర్నరీ డాక్టర్ హమీద్ మైనారిటీ సోదరులు తదితర మిత్రులు పాల్గొన్నారు

# గంగాయి పల్లిలో పబ్బ మహేష్

## గుప్తా పలు సేవా కార్యక్రమాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 03: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గంగాయిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయమునకు ఆదివారం రోజున భక్తి గీతాలు పెట్టడానికి యంప్లిఫైర్, మరియు గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్ముల భాషయ్య కుటుంబ సభ్యులకు 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తాటి పవన్ కుమార్ గుప్తా చేతుల మీదుగా





అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, మన్నె సదానందం, హుస్సేన్, నరేష్, అర్జున్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కాళికామాత

# అమ్మవారికి బోనాలు.

ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 03:మెదక్ జిల్లా. వెల్దుర్తి మండలం,మన్నె జలాల్పూర్ గ్రామ శివారులో కొలదీరినటువంటి శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవస్థానం దగ్గర బోనాలు మరియు వేద పండితుల ఆధ్వర్యంలో



హోమం,అర్చనలు, పూజలు,అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, ముక్కాపై ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని మొక్కులు తీర్చుకొని ఈసారి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులు బాగా నిండి చిరుధాన్యాలు బాగా పండి రైతన్న కళ్ళల్లో ఆనందం నిండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని దర్శనం భాగ్యం చేసుకోవడం జరిగింది. మన ప్రాంతంలో కొలదిరినటువంటి అమ్మవారిని దర్శనం చేసుకోవడం మీరు కోరుకున్న కోరికలు తీరుతాయని పుణ్యఫలంగా భావించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్, బండారి నరేష్, బండారి ఎల్లం,బండారి శ్రీనివాస్, కమ్మరి నాగరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఐ రంగారెడ్డి జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యునిగా

# 5వసారిపల్నాటియాదయ్యఏకగ్రీవం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభ శనివారం మొయినాబాద్ అంజనీ దేవి గార్డెన్లో మహాసభ నిర్వహించడం జరిగింది.. మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి



చెందిన పల్నాటి యాదయ్యకి ఐదవ సారి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా పాలమాకుల జంగయ్య అని ముచ్చటగా మూడోసారి జిల్లా కార్యదర్శిగా అయినందుకు పల్నాటి యాదయ్య శుభాకాంక్షలు తెలియజేస్తూ నాకు సహకరించినటువంటి.. పుస్తకాల నర్సింగ్ రావుకి, యాదయ్యకి, పి పార్వతాలకి, నాతోటి కార్యవర్గ సభ్యులకు కౌన్సెలింగ్ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో

# పాల్గొన్న పారిజాత నర్సింహారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ సురమాంభ సమేత కంఠమహేశ్వర స్వామి వారి వార్షికోత్సవం మరియు శ్రీ వనం మైసమ్మ తల్లి



నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కళ్యం ఎల్లారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, ధనరాజ్ గౌడ్, కృష్ణ గౌడ్, సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్ గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల

# దినోత్సవ వేడుకలు...

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :03 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని విద్యార్థులు ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షేక్ షీనా, సులక గంగోత్రి రెడ్డి, చింతల హేమలత, షేక్





మినహాజ్, ముదిరెడ్డి జాన్విక రెడ్డి,షేక్ అర్మాన్ బాబా, కిలారి కౌశిక్ నందన్,పాల్గొన్నారు



# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల

# పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

# సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి" అని తెలిపారు.కార్యక్రమంలో :శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ట్రస్ట్ ఫౌండర్ %ఒ% చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జిల్లా లక్ష్మయ్య తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రెడ్డిగళ్ల సుమన్ మాజీ సర్పంచ్ బాత సురేష్‌లింగం సురేష్, ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహాగ్రామ పెద్దలు, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో

# పాల్గొన్న. పారిజాత నర్సింహారెడ్డి

చిన్నారులను ఆశీర్వదించిన పారిజాత నర్సింహారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ వైబీఆర్ ఫంక్షన్ హాల్ లో బాలాపూర్ కి చెందిన శ్రీలత కుమార్తె యొక్క నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను



ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మేకల సంజీవ, ఇక్కె శ్రీనివాస్, ఇక్కె శ్రీశైలం, తుళ్ళ సునీత గౌడ్, జంగయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.



# వాల్ పోస్టర్లు విడుదల

# చేసిన పల్నాటి నరేష్ నేత

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పల్నాటి నరేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవితక్క దీక్షకు బీసీ సమాజం పెద్ద ఎత్తున తరలి రావాలని బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జాగృతి నాయకులు పల్నాటి నరేష్ నేత కోరారు,ఆగష్టు 4,5,6 తేదీల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క బీసీ బిల్లు సాధన కోసం ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్లను మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో ఆవిష్కరించాం, ఇప్పటికే తెలంగాణ బీసీ సమాజం కవిత ఆధ్వర్యంలో పోరాటం చేయుటకు సిద్ధమైందని, సమస్త తెలంగాణ బీసీ సమాజం పూర్తి కవితక్క కు మద్దతు తెలియచేసారు, తెలంగాణ లోని ఎస్సీ ఎస్టీ ప్రజలు కవిత దీక్ష కు మద్దతు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమం లో బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, శివ యాదవ్, దూస కంటి రవి, శ్రీకాంత్, రవి నాయక్, సాయి యాదవ్, పాల్గొన్నారు

# దత్తు కుటుంబానికి

# నల్లగొండ నేతల అండ.......

# సీనియర్ జర్నలిస్టు

# నల్గొండ జిల్లా.....

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 03ఆకాలమరణం చెందిన ఈనాడు జర్నలిస్ట్ దత్తు రెడ్డి కుటుంబానికి ఉమ్మడి జిల్లా నేతలు అండగా నిలిచారు.పార్టీలకు అతీతంగా తమ వంతు సహకారాన్ని అందించారు. మన జిల్లాలో 10 ఏళ్ల పాటు పనిచేసి పొరుగు జిల్లాకు (వరంగల్) బదిలీ ఐనప్పటికీ రాష్ట్రంలో మన జిల్లా నుంచి పెద్ద హోదాలో ఉన్న శ్రీగిరి విజయ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్ళ సలహాల ,సూచన మేరకు ఉమ్మడి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ లు కలసి కట్టుగా జిల్లా పెద్ద నాయకుల ను కలవడం.దత్తు కుటుంబ సభ్యుల పరిస్థితి గురించి వివరించి చెప్పడం జరిగింది. దత్తుకు ఉమ్మడి జిల్లా తో ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసిన వారు అడిగిన వెంటనే కాదనకుండా తమ వంతు సాయం అందించారు. మా నుంచి దూరమైన మాలో ఒకడిగా ఎల్లప్పుడూ గుర్తుండి పోవాలని ఫ్రెండ్ షిప్ డే రోజున 14 లక్షల ఆ కుటుంబానికి అందించడం జరిగింది.అందుకు మా తరుపున ,దత్తు ఫ్యామిలీ తరుపున జిల్లా నేతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు చెప్తున్నాం.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 04 ఆగస్ట్ 2025

# పారదర్శకంగా ఉపాధ్యాయుల పదోన్నతులు,ఖాళీల వారీగా తుది జాబితా విడుదల - డీఈఓ రమేష్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో :- నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభం అయిందని, ఉపాధ్యాయుల పదోన్నతులను సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయుల నుంచి 39 మంది జీహెచ్ఎంలుగా, 109 మంది స్కూల్ అసిస్టెంట్లు, 22 మంది పీఎస్ హెచ్ఎంలు పదోన్నతి పొందనున్నారని ఆయన తెలిపారు. ఆదివారం డిఇఓ కార్యాలయంలో ఇటీవలే విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా పై ఉపాధ్యాయుల నుండి అభ్యంతరాలను స్వీకరించినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో అర్హులైన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఆధారంగానే ఉపాధ్యాయుల పదోన్నతి ప్రక్రియలు చేపట్టనున్నట్లు డిఇఓ తెలిపారు.ముందుగా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 36 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంలు, మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంల పదోన్నతులకై జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ ల సీనియారిటీ జాబితా ను ప్రాంతీయ విద్యా సంచాలకులు హైదరాబాద్ గారికి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.జిహెచ్ఎంల పదోన్నతుల వివరాలు ఆర్జెడి కార్యాలయం నుండి వెల్లడి కానున్నాయని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.జిల్లాలో ఖాళీల ఆధారంగా అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్.జి. టి)ల సీనియారిటీ జాబితా ప్రకారం 138 మంది ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా పదోన్నతులను కల్పించనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. లోకల్ బాడీ పాఠశాలల్లో ఖాళీల వారిగా పదోన్నతుల వివరాలు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా (ఎల్.ఎఫ్.ఎల్)22 మంది, గణితంలో 11మంది,భౌతిక శాస్త్రంలో ఇద్దరికీ,జీవశాస్త్రంలో 16మందికి,సాంఘిక శాస్త్రంలో 25 మందికి,హిందీలో 10 మందికి, తెలుగులో 8 మందికి,ఇంగ్లీషులో 8 మందికి, ఫిజికల్ డైరెక్టర్ గా ఒక్కరికి, లోకల్ బాడీ ఉర్దూ మీడియంలో గణితంలో ఒక్కరికి,బయో సైన్స్ లో ఒక్కరికి,సోషల్ లో ఇద్దరికీ,స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ లాంగ్వేజ్ లో ముగ్గురికి, ఉర్దూ,స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ లో 15 మంది లోకల్ బాడీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించనున్నట్లు డిఇఓ తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో గణితంలో ఒక్కరికి, ఫిజికల్ సైన్స్ లో ఇద్దరికీ,బయో సైన్స్ ఒక్కరికి ఇంగ్లీషులో ఇద్దరికీ,సోషల్ లో ఒక్కరికి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను సజావుగా సమర్థవంతంగా సీనియర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను విద్యాశాఖ ఆన్లైన్ లో నమోదు చేశామని, మంగళవారం సబ్జెక్టుల వారిగా పాఠశాలల ఖాళీల వివరాలతో పాటు ఉపాధ్యాయుల ప్రమోషన్ల తుది జాబితాను విడుదల చెయ్యనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావ్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు శెట్టి, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి ఆలోచన పదిమంది సహకారం నిస్సహాయ కుటుంబానికి చేయూత........ అమీర్అలి ఫౌండేషన్




నల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:03 గత కొంతకాలంగా ఆనారోగ్యం తో భాదపడుతున్న లక్ష్మమ్మ షుగర్ వ్యాధి తో కాలికి గాయంతో కింద పడుకోవడం ఇబ్బందిగా ఉంది అని మన అమీర్అలి ఫౌండేషన్ కిసహాయం కోసం కోరగాఅమీర్అలి తన వాట్సాప్ స్టేటస్ ద్వారా తన మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో టీమ్ వర్క్ కలర్స్ ఫౌండేషన్ సభ్యుల చిరు సహాయం తో వారి కుటుంబానికి మంచం, నిత్యావసర సరుకులు, బియ్యం కూరగాయలు, అందించటం జరిగింది ఈకార్యక్రమంలో పాల్గోన్న గడ్డం రమణయ్య, మాట్లాడుతూ ఈ నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబం గురించి మాకుతెలియచేసి వారికి సహాయం అందించాలనే ఒక మహీళకి మంచి పనికి మేము సైతం అంటూ పదిమంది సహకారంతో ఈరోజు ఈకుటుంబానికి సహాయం అందించటం జరిగింది అమీర్అలి తను హౌస్ పెయింటర్ గా పనిచేస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేసేందుకు తనలాంటీ సేవ దృక్పథంతో ఉన్నా అందరిని కలుపుకుపోయే మనస్థత్వం తో ఫౌండేషన్ స్థాపించి ఆనారోగ్యం తో భాదపడుతున్న కుటుంబాలకి చేయూతగా ఉండటం అభినందనీయం అన్నారు ఉపాధ్యాయులు ఏడుకొండలు గారు మాట్లాడుతూ శ్రమ మన ఆయుధంసేవమనలక్ష్యంసమాజంలోప్రతిఒక్కరుఏదోఒకసందర్భంలోసహాయంకోసంఎదురుచూస్తాంఎవరోవస్తారనిమనకిసహాయంఅందిస్తారనిఅనుకుంటా ఒఖచ్చితంగా భగవంతుడు ఎవరో ఒకరి రూపంలో మనకి సహాయం చేస్తాడు సాటి మనిషికి సహాయం చేయ్యాలనే మంచి సంకల్పం తో అమీర్అలి ఫౌండేషన్ సేవ కార్యక్రమాలకి మనందరి సహకారం ఉంటుంది అన్నారు అమీర్అలి మాట్లాడుతూ నేను అని అగిపోకుండా మనం అంటూ పదిమంది కలిస్తేఒక నిరుపేద కుటుంబానికి చేయూత ఇవ్వగలం కేవలం ఒక వాట్సాప్ స్టేటస్ తోఈ నిస్సహాయ కుటుంబానికి వారి వంతుగా చిరు సహాయం అందించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు మరియుఫౌండేషన్ సభ్యులకు పేరు పేరున ధన్యవాదాలు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షరీఫ్ ,జాని ,గౌస్ బాబ , బలరాం ,ఖాజ మైనోద్దిన్ పాల్గొన్నారు

# రాజంపేట మండల సిపిఐ. సమావేశం.



రాజంపేట. ప్రజాగొంతుక. ప్రతినిధి.కామారెడ్డి జిల్లా రాజంపేట మండల .భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ. మరియు కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు ఈ మహాసభకు హాజరు కావడం జరిగింది. ఈ మండల మా సభకు సబ్ అధ్యక్షతన. మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్ వహించగా. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మేడం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని కేంద్ర ప్రభుత్వము బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల దాటిపోయి 12 సంవత్సరాల దగ్గరకు వస్తున్న కోటి ఉద్యోగాలు నల్లధం తీసుకురావడంలో పూర్తిగా విఫ్లమైందని అట్లాగే నిత్యావసర ధరలు గ్యాస్ పెట్రోల్ డీజిల్ లాంటి ధరలు ఆకాశం అంటుతున్నాయని ఎల్ఐసి బ్యాంకింగ్ రైల్వే సింగరేణి లాంటి అంబానీ ఆదరణలకు అనుసంధానంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నడుస్తుందని ఆమె అన్నారు మతం పేరుతో యువకులను నిరుద్యోగులను పట్టించుకోకుండా కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ మతాన్ని వాడుకుంటున్నారని ఆమె అన్నారు కనీసం నిరుపేదలకు వైద్యం విద్య అందించలేని కేంద్ర ప్రభుత్వం రాబోయే స్థానిక ఎన్నికలు ఓట్లు అడిగి నైతిక హక్కు వారికి లేదని ఆమె అన్నారు దేశం నుండి అనాధనం తీసుకుపోయి పారిపోయిన వ్యక్తులను మన దేశానికి రప్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె అన్నారు .6 తేదీన ఆగస్టు మునూర్ కాపు సంఘం కామారెడ్డి వీక్లీ మార్కెట్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు గారు హాజరవుతారని జిల్లా మహాసభలు మరియు ప్రజా సమస్యల పైన కార్మికుల సమస్యల పైన మాట్లాడతారని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈ బాలరాజ్ రాజంపేట మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్. రాజంపేట కార్యదర్శి హనుమాన్లు బసవన్నపల్లి కార్యదర్శి నాగమణి అరుగొండ గ్రామ కార్యదర్శి రాములు కొండాపూర్ గ్రామ కార్యదర్శి మరియు గ్రామాల నుండి మహిళలు ప్రజాసంఘాలయ సిపిఐ నాయకులు. లావణ్య వస్తావా రేఖ మంజుల సాయిలు తిరుపతి శ్యామల విమల బాలమణి రుక్మమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఘనంగా కొంపెల్లి బిక్షపతి పదవి విరమణ సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొంపల్లి బిక్షపతి పదవి విరమణ సన్మాన సభ నల్లగొండలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘనాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు శాలువాలతో పూలబోకిలతో ఘనంగా సత్కరించారు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు



# వార్డెన్ పైనా వెంటనే చర్యలు తిసుకోవాలి...

## ఆదివాసీ నాయకులు వాడే వీరస్వామి డిమాండ్

ప్రజా గొంతుక ఆగస్టు 3 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధిదమ్మపేట మండల పరిధి లో చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల లో విద్యాను అభ్యసిస్తున్న గిరిజన బిడ్డలు ఆకలితో అలమటిస్తున్న దృశ్యాలు చాలా భదకలిగిస్తుంది అని ఆదివాసీ నాయకులు వాడే వీరస్వామి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం తో మెనూ ప్రకారం పోషకాహారం భోజనం పెట్టకపోగా పాఠశాల లో త్రాగు నీరు,నీటి ట్యాంకులు శుభ్రపరచడం,ప్యాన్లు పని చేయకపోవడం,వ%శీ%టీ సమస్యలు పైనా ప్రశ్నిస్తే విద్యార్థులను కొడుతూ విద్యార్థులను భయభ్రాంతులను గురి చేయడం హేయమైనా చర్యల కు పాఠశాల సిబ్బంది పాల్పడటం ధారుణం అని.ఇట్టి విషయము పైనా జిల్లా విద్యాశాఖ అధికారులు,ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీల్,అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.స్పందించి విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన వారి పైనా చర్యలు తిసుకోనీ,భవిష్యత్తు లో ఇటువ%శీ%టి సంఘటనలు పునరావృతం కాకుండ ఉండానికి కారాకులను శాశ్వత%శీ% విధుల నుండి తొలగించాలి అని అప్పుడే మిగిలిల ఉపాధ్యాయులు వారి భాధ్యాతలు గుర్తు ఎరిగి పని చెస్తారు అని అశ్వరావుపేట నియోజకవర్గ ఆదివాసీ యువ నాయకులు వాడే వీరస్వామి సంబధిత పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు.

# ఆశ్రమ పాఠశాల నిర్వహణపై తీవ్రంగా ఆగ్రహించిన ఎమ్మెల్యే జారె



ప్రజా గొంతుక ఆగస్టు 3 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధిదమ్మపేట మండలం చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వహణ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రధాన ఉపాధ్యాయులు తో పాటు హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధులు నుండి తొలగించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థుల రిజిస్టర్ లో అవకతవకలను గుర్తించి పద్ధతి మార్చుకోవాలని ఇదే చివరి అవకాశమని హెచ్చరించారు.అలాగే మెనూ ప్రకారం భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు సరుకులు వాడితే అందరిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.నాసిరకం కూరగాయలు అందించే కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.హాస్టల్ నిర్వహణ సరిగ్గా లేదని నేను మళ్ళీ వచ్చేసరికి అన్ని విషయాలు మెరుగుపరచాలని ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చవద్దని అధికారులను హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## వివాహా వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న లక్కారం లో ఉన్న వివిఆర్ గార్డెన్స్ మరియు ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమరి శ్రీనివాస్ నేతలి వారి పెద్ద అక్క కుమారుడు అయిన.
నిఖిల్ వివాహం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఇన్చార్జిగా ఉన్న బాల్ మహేందర్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు సీతారామచంద్రస్వామి ధర్మకర్త వర్కల రవి వెన్నెల గౌడ్ గుండెగోని రవి యాదవ్ గోపగోని మహేష్ ఆంధ్రజ్యోతి సీనియర్ విలేకరి సామిడి రాఘవరెడ్డి సార్ దొనకొండ కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఈనెల 8 వ తారీకు మధిర విచ్చేయుచున్న మందకృష్ణ మాదిగ పర్యటనలు విజయవంతం చేయడం కోసం ఎర్రుపాలెం మండలం లో గల అన్ని పార్టీల మాదిగ పెద్దలతో సమావేశమైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోరపాటి ప్రభాకర్ మాదిగ కూరపాటి సునీల్ మాదిగ మరియు ఈ కార్యక్రమంలో కోటా రాంబాబు దోమందుల శామ్యూల్ బొబ్బిలపాటి బాబురావు మేకల రమేష్ గద్దల శ్రీనివాసరావు సక్కుర్తి ముత్యాల రావు జిల్లేపల్లి బాబురావు బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థులకు వడ్డించాలి





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి హవేలీ ఘన్పూర్ ఆగస్టు 3)ఆదివారం కలెక్టర్ హవేలీ ఘన్పూర్ మండలం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆయన ఆకస్మికంగా తనిఖీ ,నిర్వహణ తీరును పర్యవేక్షించారు.విద్యార్థులతో మాట్లాడారు. మెనూ బోర్డ్ ను పరిశీలిస్తూ భోజనం ఎలావుంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? అనివిద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులందరు పాఠశాలలో ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.చదువులో చక్కటి తెలివితేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్నవిద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారతపౌరులుగా సమాజం గర్వించే విధంగా ముందుకు పోతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## డిజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక భీమారం మండల రిపోర్టర్: మంచిర్యాల జిల్లా ప్రాంగణంలో డి జేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోకనపల్లి బద్రి మాట్లాడుతూ డి జేఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తారీకు ఆదివారం పెద్దపెల్లి జిల్లాలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర ఐదో మహాసభకు జిల్లా నుండి వందలాదిగా జర్నలిస్టు మిత్రులు కదిలి రావాలని పిలుపునిస్తూ ఇదే కార్యక్రమంలో ప్రతి డిజేఎఫ్ సభ్యులకి హెల్త్ కార్డులు ,ఇన్సూరెన్స్ పత్రాలు అందజేయడం జరుగుతుంది .కావున మంచిర్యాల జిల్లా అదేవిధంగా జిల్లాలోని వివిధ మండలాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న డి జె ఎఫ్ కుటుంబ సభ్యులందరూ ఈ ఉచిత లబ్ధి పొందాలని సభ్యులందరికీ పేరుపేరునా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. జాతీయ కార్యదర్శి కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ ,రాష్ట్ర సహాయ కార్యదర్శి వేల్పులు నగేష్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల తిరుపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ పెల్లి సతీష్ , జిల్లా నాయకులు శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఆత్మ కమిటీ చైర్మన్





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం గోవిందాపురం ఏ గ్రామంలో మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది.గ్రామంలో వడ్డెబోయిన ఉపేంద్ర మరియు వత్సవాయి శ్రీనివాసరావు లకు సంబంధించిన ఇందిరమ్మ గృహాలకు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటిరామ కోటేశ్వరరావు శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా రామకోటేశ్వరావు మాట్లాడుతూ గోవిందాపురం ఏ గ్రామానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రహదారుల నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలు అదేవిధంగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు 12 గృహాలను మంజూరు చేయించారని మరియు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక బాధపడుతున్న నిరుపేదలకు 70 రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయించారని, సుమారుగా 30 లక్షల రూపాయల అంతర్గత సిమెంట్ రోడ్లు మంజూరు అయినవి అని ఇవేకాక ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు ఇస్రం వినోద్ వడ్డబోయిన నరసింహారావు బోడపూడి వెంకటేశ్వరరావు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.లబ్ధిదారులు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేసినారు



## సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### చంద్రన్న ప్రసాద్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి


భువనగిరి ఆగస్టు 3 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన తొలి మలిదశ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టీ యుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ అన్నారు ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకాలను విస్మరించినందున ఆ ప్రభుత్వాన్ని గద్దె దించామని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారుల కు ఇస్తానన్న హామీలను 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు అనంతరం జిల్లా నూతన అడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన జిల్లా కన్వీనర్ గా సంగిశెట్టి క్రిస్టఫర్ కో కన్వీనర్లు గా ఎర్ర జాన్సన్ బాకారం లావణ్య మహమ్మద్ జహంగీర్ అలాగే కమిటీ సభ్యులుగా సింగారపు ఉప్పలయ్య గుండాల) పాకాల అనిల్ రాజపేట) దార్ల దుర్గయ్య తుర్కపల్లి) ఎం కృష్ణ యాదగిరిగుట్ట) అంజలి రాజపేట) శ్రావణ్ ఆలేరు) ఎలిమినేటి బుచ్చయ్య ఆత్మకూరు) కొండాపురం శ్రీనివాస్ భువనగిరి) బాలస్వామి భువనగిరి) అడెపు శ్రీను మోటకొండూరు) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



## స్నేహం - జీవన బంధం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 3/ చుంచుపల్లి స్నేహమేరా జీవితం" అనే సినీ గీతం సత్యమై నిలిచిన వేదిక రుద్రంపూర్ సింగరేణి హైస్కూల్. 1993–94లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, 31 సంవత్సరాలు గడిచినా స్నేహ బంధాన్ని అలాగే నిలుపుకున్నారు. ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవంను ఒక చోట కలిసి, హోదాలు, అంతస్తులు పక్కనపెట్టి, ఒకే రూపంలో స్కూల్ లోగో ఉన్న టీ–షర్టులు ధరించి, ఆనందంగా గడుపుతారు.రామవరం, ఆగస్టు 3: సింగరేణి కొత్తగూడెం పరిధిలోని రుద్రంపూర్ సింగరేణి హైస్కూల్ 1993–94 బ్యాచ్ విద్యార్థులు, ఉన్నత, మధ్యమ, అల్ప స్థాయిలలో జీవితంలో స్థిరపడినప్పటికీ, స్నేహం ముందు అందరూ సమానమే. ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా వారు కలిసి, ఒకరి యోగక్షేమాలు తెలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు అండగా నిలిచి, వారి పిల్లల చదువులకు సహాయం అందిస్తారు. జాతి, మతం, ప్రాంతం వంటి విభజనలకు అతీతంగా, స్నేహమే తమ బంధం అని నిరూపిస్తారు.ఈ ఆదివారం, పాములేరులో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వంటావార్పు, సహభక్తి భోజనాలు, ఆటపాటలతో ఆనందోత్సవంగా గడిపారు. ఈ కార్యక్రమంలో హనోక్ రాజ్, జోసఫ్, ఆది రామచందర్, కోడం వరప్రసాద్, బూర్గుల రాంద్రప్రసాద్, కంచె శ్రీనివాస్, బొక్క రామకృష్ణ, బొంతు శ్రీనివాస్, కుక్కల సారయ్య, నూతన్ బాబు, విజయ రాజు, మాతంగి రవికుమార్, సంగం రమేష్, పీటర్ రామకృష్ణ, సదానందం, బి. రవికుమార్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక సందర్శనలతో క్షేత్రస్థాయిలో ప్రగతి పాలనలో మెదక్ జిల్లా





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి రామాయంపేట ఆగస్టు 3 )ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరి చేరకుండా మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ఆదివారం జిల్లా కలెక్టర్ దంపతులు సైకిల్ పై 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి రామాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిగా పెట్టమన్నారు, వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూవైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని, తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ , ప్రమాద సాయి కేసులు ఎక్కడ లేవన్నారు, ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లు నిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలందరూ సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును నింపి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రకాల మౌలిక మౌలిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయి అన్నారు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు రామాయంపేట ఆసుపత్రిలో వసతులపై ఆ దిశగా చర్యలు చేపడతామన్నారుఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 04 ఆగస్ట్ 2025

# స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా పద్మశాలి ఎన్నికలు

## ...రసవత్తరంగా పద్మశాలి ఎన్నికలు...అధ్యక్షులుగా భోగ రాజేశం




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు.గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి.పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల నరేష్,కోశాధికారిగా బ రిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు.కాగా హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు గా దాసరి రామస్వామి,ఎలిగేటి రాజ్ కిషోర్, సింగని రామదాస్, గాజంగి రాజేశం, భూమేశ్వర్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బీజేపీ సాయం

## నల్లవారిపల్లి గ్రామంలో 50 కేజీల బియ్యం అందజేత



ప్రజా గొంతుక/, అమంగల్నల్లవారిపల్లి గ్రామానికి చెందిన గోపాలదాస్ శ్రీనివాస్ మృతి చెందడంతో, వారి కుటుంబానికి బీజేపీ గ్రామ కమిటీ తరఫున 50 కేజీల బియ్యం అందజేశారు.బూత్ అధ్యక్షుడు బాలాగోని శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "గ్రామంలో ఎవరు ఇబ్బందులు ఎదుర్కొన్నా, మేము రాజకీయాలను పక్కన పెట్టి సహాయం అందిస్తాం. గోపాలదాస్ కుటుంబానికి మా వంతు సాయం అందించాము" అన్నారు.సీనియర్ నాయకుడు నరేష్ చారి మాట్లాడుతూ, "సమాజంలో సేవా భావం కొనసాగిస్తాం. ఇలాంటి సందర్భాల్లో అందరూ ముందుకు రావాలి" అన్నారు.మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "ఈ క్లిష్ట సమయంలో బీజేపీ నాయకులు మాకు అండగా నిలిచారు. అందించిన సహాయం మాకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది" అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాగోని మహేష్ గౌడ్, నాగిళ్ళ జగన్, సిద్దమోని వెంకటయ్య గౌడ్, నారోజు మహేష్, గోపాలదాస్ గోవర్ధన్ పాల్గొన్నారు.



# మల్లాపూర్ లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి/ హైదరాబాద్, మల్లాపూర్ఉప్పల్ నియోజకవర్గం నందుమల్లాపూర్ డివిజన్లో ఘనంగా ఆషాడ మాసం బోనాల ఉత్సవాల ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ బోనాల ఉత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగినది. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తో కలిసి శ్రావణ మాస బోనాల సందర్భంగా ఈదమ్మ వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని మునుముందు అమ్మవారి కృప కటక్షాలతో మీ జీవితం ఉన్నంతగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. తెలంగాణ సంస్కృతిలో అతి ముఖ్యమైన పండుగలు బోనాలు ఈ బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రజలకు పెద్దలకు చిన్నలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సాయి కిరణ్ గౌడ్, మహేష్ గౌడ్, దంతూరి రాజు గౌడ్, బాలరాజ్ గౌడ్, పర్వతాలు శ్రీనివాస్ సోని సాయి టిల్లు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులను సన్మానించిన తుంగతుర్తి రవి...



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ కాంత్, వైస్ ప్రెసిడెంట్ స్వామి నాయక్, జనరల్ సెక్రటరీ సంపత్ కుమార్, జాయింట్ సెక్రటరిలు సత్యనారాయణ, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు కోటేశ్వరరావు, మధు, ట్రెసరర్ యాకుబ్ రెడ్డిలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఘనంగా సన్మానించారు. అనంతరంఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ,మీ నిబద్ధత కాలనీ శ్రేయస్సు దిశగా సాగాలని అన్నారు. మీకు మా నుండి, కాంగ్రెస్ పార్టీ నుండి పూర్తి సహకారం ఉంటుంది. కాలనీ అభివృద్ధికి కమిటీ సభ్యులు అందరూ కలిసి పనిచేయాలి," అని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి చెందాలంటే అక్కడి ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలి. ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పడిన వెల్ఫేర్ అసోసియేషన్ దానికి ఉదాహరణ. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం కృషిచేయడం ఇవన్నీ ఓ సమర్థవంతమైన అసోసియేషన్ వల్లే సాధ్యమవుతాయి అన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీలత భద్రు నాయక్, మణిరం నాయక్,ఉపేందర్, క్రాంతి కుమార్ ,సత్యనారాయణ గౌడ్, సంపత్ రెడ్డి, జుమ్లా నాయక్ , శ్రీపతి మొదలగు అనేకమంది కాలనీ సభ్యులు పాల్గొన్నారు

# అఖిలభారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



మహమ్మదాబాద్ ఆగస్టు 3 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం ఈనెల 7న గోవా రాష్ట్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో జరిగే ఓబీసీ 10వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఓబీసీ సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ కోరారు. ఆదివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వేణు గౌడ్ తో కలిసి మహాసభ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేమెంతో మాకంతా వాటా కావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. పార్టీలకతీతంగా బీసీలు ఐక్యంగా జాతీయ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీను, గోపాల్, సత్యం, అంజి, హరి, నర్సింలు, దస్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పల్లా సహాయం నిరుపేదలకు నిలయం.

## "తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్".

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:03:జనగామ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరమని జాలపల్లి తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో పల్లా కృషితో



మంజూరైన ఇందిరమ్మండ్ల నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు నర్మెట లక్ష్మి అంజయ్యలతో భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరలక్ష్మి సాగర్ మాట్లాడుతు, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దూల్మిట్ట మండలం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు, అదేవిధంగా లబ్ధిదారులు వారి మనోభావాన్ని తెలుపుతూ, పేదల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు మనకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు, ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయాల రిత్యా, వైద్య సేవల రిత్యా, తమదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారంటు, అటువంటి నాయకునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాగుల సంపత్, కో ఆప్షన్ సభ్యులు చొప్పరి మైసయ్య, రైతు కోఆర్డినేట్ నర్మెట కాశి రాములు, ఎంపీ యుపిఎస్ స్కూల్ మాజీ చైర్మన్ తుపాకుల యాదగిరి, వార్డ్ మెంబర్ నర్మెట రాజు, కంకటి నరసింహులు, పోతిరెడ్డి పరమేష్, విజయ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహణ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి...



మేడిపల్లి మండలంప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్లో భక్తిశ్రద్ధలతో కొత్తగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వెంకటరమణ హిల్స్ కాలనీ కమిటీ అధ్యక్షులు(మాజీ కో ఆప్షన్ సభ్యులు) చిలుముల జగదీశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకటేష్ గౌడ్, మరియు ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ మనిషికి తిండి వ్యాయామం ఎలాగో మానసిక ప్రశాంతతకు దేవాలయాలు మనకు ఎంతో ధైర్యాన్ని ఇస్తాయి మనలో ఉన్న బాధలను మీకు నచ్చిన దయ్యంతో పంచుకోవడం ద్వారా మీలో ఉన్నటువంటి భయాన్ని పాలదోలే విధంగా మీకొక గొప్ప ధైర్యాన్నిచ్చేది భక్తి భావం. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలుముల అజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్,యూత్ నాయకులు సాయిరాం రెడ్డి, కాలనీవాసులు మరియు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పేదవాడి సొంతింటి కళ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం.

## యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్.



మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది. బాలకృష్ణ) ఆగస్ట్:03:ఉద్యమంలా ఇందిరమ్మ ఇండ్ల ముహూర్తాలు, మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పేదల ఆత్మగౌరవం, కాంగ్రెస్ ప్రభుత్వమని జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, దూలిమిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులైన మానస తిరుపతి రెడ్డిలతో భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమలాకర్ యాదవ్ మాట్లాడుతు, తెలంగాణ ప్రజలు గత పోసపూరిత పాలనకు, ఇప్పటి ప్రజా పాలనకు, వ్యత్యాసాన్ని గమనించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మరోకసారి మన కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని సూచించారు. అదేవిధంగా నిజమైన అర్హులైనటువంటి దళిత నిరుపేద కుటుంబాల ఇంటి కలను నిజం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు జనగామ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, జెడ్.పి.టి.సి సభ్యులు గిరి కొండల రెడ్డి లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు గ్రామశాఖ మాజీ అధ్యక్షులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ మహా పాదయాత్ర,





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు ఆగస్టు 3, శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని, వీరశైవ లింగాయత్ పాదయాత్ర కమిటీ పటాన్చెరు ఆధ్వర్యంలో 18వ మహా పాదయాత్ర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ యాత్ర పటాన్చెరు జేపీ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఈ మహా పాదయాత్రను నిర్విరామంగా నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న కమిటీకి అభినందనలు తెలిపారు. ఇది వీరశైవ లింగాయత్ సోదరుల ఐక్యత, భక్తి మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక. భవిష్యత్తులో ఈ యాత్ర మరింత విస్తృత స్థాయిలో జరగేందుకు మా తరఫున పూర్తి సహకారం అందిస్తాం, అని పేర్కొన్నారు.



# స్నేహబంధం తీయదనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- 1984-85 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థుల పునర్మిలనం ఆత్మీయంగా, ఆనందభరితంగా జరిగింది. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ "చిన్ననాడు కలిసి చదువుకున్న మిత్రులు నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకోవడం అనుభూతికి మించినది. చిన్ననాటి జ్ఞాపకాలు కళ్లముందు కదలాడాయి" అన్నారు. మిత్రమండలి గౌరవాధ్యక్షుడు గంగాపురం శ్రీనివాసులు మాట్లాడుతూ %-% "ఎక్కడ ఉన్నా స్నేహబంధం మధురానుభూతులు మరచిపోలేనివి. మా బృందం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుంది" అన్నారు. ఈ సందర్భంగా పేదవారికి, గ్రామానికి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి అనేక పురస్కారాలు అందుకున్న పోల సాయిబాబును మిత్రమండలి తరఫున అభినందించారు. పోలీస్ శాఖలో ఏసీపీగా పనిచేస్తున్న బలమురు ప్రతాప్ మాట్లాడుతూ %-% "నేటికీ మిత్రమండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగడం అభినందనీయమైన విషయం" అన్నారు. మిత్రమండలి సభ్యులు 100 మందికి పైగా ఉన్న మిత్రబృందం త్వరలో మరోసారి కలుసుకొని మెగా ఈవెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.



# స్నేహితుల దినోత్సవం రోజున కలిసిన పూర్వ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు03) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో1989- 90విద్యా సంవత్సరపు ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మద్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. తమతో చదువుకున్న నాటి విద్యార్థికి ఆర్థిక చేయూతని అందించామని తెలిపారు. మరలా 12 సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలలో భాగంగా నాటి విద్యార్థులంతా కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్,హనుమంతరావు,విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ ఫోన్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో ఆదివారం దత్తాత్రేయ మొబైల్ ఫోన్ షాప్ ను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి మెమోంటో ఘనంగా సత్కరించారు. అనంతరం సిరిపురం గ్రామంలో ఓ ప్రైవేటు ఆసుపత్రి నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి వావిలాల నర్సింలు,జిల్లా నాయకులు అంబటి అర్జున్, యువ నాయకులు ఏల్చాల మధు సుధ న్,శేఖర్ గౌడ్,ఇబ్రాహీం,మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,రమేష్, అజ్మత్ అలి,కిషోర్, తదితరులు పాల్గొన్నారు



# చిన్నారులను ఆశీర్వదించిన తెదేపా నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు కుమారుడు కోడలు అనిల్ కుమార్ తులసిల పుత్రుడు జస్విన్ కుమార్ కు కుమార్తె అల్లుడు బత్తినేని రమేష్ పుష్పలత ల పుత్రిక క్రితికలకు పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ,గోపయ్య స్వామి వారి సన్నిధిలో నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం నిర్వహించగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డా!!వాసిరెడ్డి.రామనాథం తెదేపా,మరియు వివిధ పార్టీల నాయకులతో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొండబాల కరుణాకర్ మల్లంపాటి అప్పారావు రావుట్ల సత్యనారాయణ మైనేని రవికుమార్ మర్నేడి పుల్లారావు దోమందుల సామేలు తేలుకుంట్ల శ్రీనివాసరావు చేకూరి శేఖర్ బాబు, బోజడ్ల అప్పారావు మేడా వెంకటేశ్వరరావు రాయల.కోటేశ్వరరావు కర్నాటి అశ్విని కుమార్ మల్లెంపాటి లహరి పాలడుగు కృష్ణ ప్రసాద్ యలమంచిలి శివ చౌదరి అనుమోలు సతీష్ రావి కోటేశ్వరరావు మందపల్లి రజని చుండూరు రాజేశ్వరి మన్నెపల్లి రత్నకుమారి మేడేపల్లి రాణి కోనేరు. రాణి వివిధ హోదాలలో వున్న నాయకులందరు చిన్నారుల ను ఆశీర్వదించారు.



# సనాతన ధర్మ పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు03) సూర్యాపేట:సెప్టెంబర్ నెల 7 వ తేదిన సూర్యపేట నందు సనాతన ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్వామిజిలు మౌన స్వామి, సత్యనారాయణ స్వామి జీలు, సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు బీరెల్లి చంద్రారెడ్డి లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం నందు 50 మంది పీఠాధిపతులు ,స్వామిజిలు పాల్గొంటారని, కాబట్టి ఈ సమావేశంలో సూర్యాపేట పట్టణ ప్రముఖులు, ఆద్యాత్మిక వేత్తలు, హిందూ బంధువులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భానుపురి ఉన్నత యోగ మండలి సూర్యాపేట దేవాలయాలు, ధార్మిక సంఘాలు, సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు బీరెల్లి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భానుపురి ఉన్నత యోగా సాధన మండలి కార్యాలయం నందు జీవన యోగ శిక్షణ 15 రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం నాడు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్వామి జి లు మౌనస్వామి, సత్యనారాయణ స్వామిజిలు హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, భానుపురి యోగా ఉన్నత సాధన మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బంగారు మైసమ్మ నూతన దేవాలయ నిర్మాణానికిశంకుస్థాపన




ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో బంగారు మైసమ్మ నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గుడి నిర్మాణ దాత శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ ఛైర్మన్ వరకాంతం జంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు ఏచూరి నర్సింహా సురుగు శ్రీనువాస్ బొమ్మ మైసయ్య ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ కార్యదర్శి చీమర్ల లింగయ్య కోశాధికారి బొమ్మ సాలయ్య కార్యవర్గ సభ్యులు కుంటి పాపయ్య వడ్డేపల్లి రామకృష్ణ ఊదరి రవి మల్కాపురం పుల్లయ్య బొమ్మ వెంకటేష్ మల్కాపూరం సుగుణమ్మ బొమ్మ లక్ష్మీయ్య ఊదరి రమేష్ బొమ్మ బిక్షం వడ్డేపల్లి రాజు ఏచూరి అనిల్ కుంటి లింగయ్య కుంటి యాదయ్య వడ్డేపల్లి బిక్షపతి పెద్ద బొమ్మ వినోద్ నర్సింహా పుల్లయ్య,పెద్దబొమ్మ కిష్టయ్య కుంటి గాలయ్య, చీమకండ్ల గాలయ్య బొమ్మ మధు నవీన్ బొమ్మ సుమన్ చీమర్ల గాలయ్య చీమర్ల రాములు, గడ్డం శివ ప్రభాకర్ తదితరులు పాగొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 04 ఆగస్ట్ 2025

# అక్రమంగా తిన్న గొర్రెలను డబ్బులను కక్కించాలి.




మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:03:గత ప్రభుత్వ హయాంలో గొల్ల కురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమంగా తిన్న గొర్రెల డబ్బును కక్కించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జి.ఎం.పి.ఎస్ మూడో జిల్లా మహాసభ, జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ఉడుత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, గత ప్రభుత్వం గొల్ల కురుమలను కోటేశ్వరావులు చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల కురుమలకంటే అత్యధికంగా కొంత మంది పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు లాభపడ్డారని. అవినీతిని అరికట్టాలని, జి.ఎం.పి.ఎస్ ఆధ్వర్యంలో అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. గతంలో ఏ.సీ.బీ విచారణలో 700 కోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించగా, ప్రస్తుతం ఈడి వెయ్యి కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటించింది. ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి అన్ని జిల్లా, మండల స్థాయిలో పూర్తిస్థాయిలో వివరాలు రాబట్టాలని కోరారు. సమగ్ర విచారణ జరిపితే మరికొన్ని కోట్ల అవినీతి బయటపడే అవకాశం ఉందని తెలియజేశారు. మరియు అధికారులు, దళారులు గొల్ల కురుమల డబ్బులను పందికొక్కుల్లా మెక్కారని ఆ అవినీతి డబ్బును వెంటనే కక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి సాకుతో గొర్రెల పంపిణీ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుంది. అది గనుక జరిగితే గొల్లకురుమలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా కనీసం నట్టల నివారణ మందులు ఇవ్వడంలేదని. అనేక ప్రమాదాల్లో గొర్రెలు మరణించినప్పుడు ఇన్సూరెన్స్ కల్పించడంలేదని. 50 సంవత్సరాలు నిండిన పెంపకందార్లకు ఐదువేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతు, గొల్ల కురుమలు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని, అన్ని రంగాలలో రానించాలని కోరారు. ఈ మాసభలో ఏగుర్ల ఎల్లయ్య, బైతి శేఖర్, దాసరి కనకయ్య, బర్మ కొమురయ్య, ఈరు లింగయ్య, కొమురి ఎల్లయ్య, బెడిదే బాల మల్లు, బెడిదే కొమరయ్య, వాసూరి స్వామి, ఆలేటి ఆంజనేయులు, వేల్పుల రాజు, ఇరుమల కుమార్, అల్ల శ్రీకాంత్, ప్రశాంత్, బోడపట్ల సత్తయ్య, తుప్పతీ కనకయ్య ల తోపాటు గొల్ల కురుమలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ బీసీలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి స్థాపించబడిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్ అన్నారు, మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్ మునుగోడు, మండలంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్ రావు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బీసీ కులంలో చైతన్యం మరియు భావజాల వ్యాప్తి కోసం, మన ఆలోచన సమితి (మాస్) రెండో విడత జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 37 నియోజకవర్గ లలో, 350 గ్రామాలు మాస్ జెండాలు ఎగురవేయడం జరిగింది.అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో 30 గ్రామాల్లో మాస్ జెండా ఎగురవేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా బీసీల ఐక్యత కోసం ఈ సంస్థ పోరాడుతుందని పేర్కొన్నారు. బీసీల జాతి సంపదను ఆర్థిక వనరులను చట్టసభల్లో వాటాను ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తూ రాజకీయ రాజ్యాధికారం సాధించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, బాతారాజు యాదగిరి రజక, కోడెం రాములు నేత, కొయ్యడ సురేష్ గౌడ్, గంజి లక్ష్మీనారాయణ, ఉప్పల వెంకటేష్ శికిల మెట్ల ప్రభాకర్ కొప్పు రామకృష్ణ,బైకని నరేందర్ యాదవ్,రాసమల్ల సంపత్, సంజయ్, బద్దం సాయికిరణ్,బాల వెంకటేశం పున్న యాదగిరి బొడిగ మల్లేశం సాయిని శంకర్ ఈపూరి రాజారామ్ ఆదిమూలమ్ శ్రీనివాస్ రాయిరాల అంజయ్య వర్కాల కిరణ్ సాయికుమార్ మాచర్ల రవి మరియు విద్యావేత్తలు, బీసీ కుల సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.



# చేపల వేటకు వెళ్లి మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావువ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే గిరిజన కుటుంబాలకు చెందిన వ్యక్తులు పనికి వెళ్లి వచ్చి ఆశతో చేపల వేటకని కట్టలేరు నదికి వెళ్లి నదిలో గల్లంతైన ముగ్గురు వ్యక్తులు తిరిగిరాని లోకాలకు ప్రయాణం చేశారు. రేక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజర గ్రామానికి వెళ్లి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు కూలి బీమా వర్తింప చేసి ఐదు లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూలి బీమాను వర్తింపజేసి ఉన్నట్లయితే చనిపోయిన కుటుంబాలకు కూలి బీమా క్రింద 5 లక్షల వచ్చేయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ కూలి బీమాను వర్తింపజేసి కూలీలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన నియోజకవర్గ పరిధిలో బంజర గ్రామానికి చెందిన గిరిజనులు ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి నదిలో నీట మునిగి చనిపోయిన సంగతి తెలిసిన విషయమే నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు చెందిన బాదావత్ రాజు భూక్య కోటేశ్వరరావు భూక్య సాయిరాం చనిపోయిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు ఆంగోతు వెంకటేశ్వర్లు మంత్రియా నాయకులు బిక్షాలు రంగ నాగలవంచ వెంకటరామయ్య, దివ్వెల వీర ఆంజనేయులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రానైట్ టైల్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైస్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ ఆలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన చిన్న కృష్ణ "'గ్రానైట్ %c% టైల్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆకుల ఇంద్రసేనారెడ్డి.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు గుండెబోయిన అంజయ్య, యాదవ్, వెంకటేష్ యాదవ్, కుమార్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ ను ఆకుల ఇంద్రసేనారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో లక్కారం మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,లక్కారం మాజీ సర్పంచ్ మరియు మత్స్య సహకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, నాయకులు గుండెబోయిన రవికుమార్, గుండెబోయిన అయిలయ్య, జటంగి కృష్ణ, గోపనబోయిన మహేష్ యాదవ్, కాసర్ల విష్ణువర్ధన్ రెడ్డి, ఉ.పాశం రాజేష్ ముదిరాజ్, ఉడుత నరసింహ తోటకూర జంగయ్య, దేవిరెడ్డి శ్యామ్ పత్రికా విలేకరి ఎర్రసాని సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు,




# విశేష ప్రతిభ కనబరిచిన అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, వలిగొండ రోడ్డు లోని అంబిటస్ ది స్కూల్ కు చెందిన విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ - 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ది స్కూల్ నుంచి 28 మంది పాల్గొనగా వారిలో 16 మంది విద్యార్థిని, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ - 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ , సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఆదివారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రెండవసారి తమ విశేష ప్రతిభను కనబరిచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, పిఈటి ఉమాపతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది

మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు03) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నరేష్,కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది,సృష్టిలో అత్యంత మధురమైనది స్నేహమని అన్నారు.ప్రపంచంలో స్నేహానికి మించింది ఏమీ లేదని, స్నేహం ఒక్కటే శాశ్వతమని తెలిపారు. కులాలకు, మతాలకు అతీతమైనది స్నేహమని అన్నారు.విద్యార్థులంతా కలిసి స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగుర వేస్తాం...



ప్రజా గొంతుక//నర్సాపూర్//గౌడపల్లి ఆగస్టు 03//నర్సాపూర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగుర వేస్తాం అని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు సార రామా గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గంలో సత్తా చాటి గులాబీ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ల పేరిట అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.ప్రభుత్వం వచ్చి 20నెలలు గడిచినా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.రైతులకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాఫీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా ఇంకా 40శాతం మందికి రాలేదని వారికి కూడా రైతు భరోసా వచ్చే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటుతుందని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం లో ఏమైనా అభివృద్ధి చెందిందంటే అది కేవలం కెసిఆర్ అయాంలోనే మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.కావున ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన ఎదుర్కోవడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఉద్యమకారులకు సీఎం అపాయింట్మెంట్ ఇప్పించండి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి కేంద్రంలోని ఎంబీ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు , ఉద్యమ నాయకుడు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆత్మీయ సన్మాన కార్యక్రమలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులుతెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి ని ఘనంగా ఘనంగా సన్మానించిన అనంతరం వినతిపత్రం ఇచ్చి తెలంగాణ ఉద్యమకాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే విధంగా కృషి చేయాలని కోరారు. అంతకుముందు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు పాల్గొన్నారు.

## అక్రమంగా మా భూమిని ఆక్రమించి మాపై దాడులు చేస్తున్నారు.



తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్అక్రమంగా మా భూమిని ఆక్రమించుకొని మాపై దాడులు చేస్తుండగా న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటే అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారని బోడ రాందాస్ బోడ హైమావతి అనే దంపతులు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకల తండా గ్రామ నివాసి బోడా రాందాస్ హైమా దంపతులు వృత్తి వ్యవసాయదారుడు వీరికి పాతర్లపాడు రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 439/3 లో వ్యవసాయ భూమి కలదు ఇట్టి భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మా భూమి పైకి అక్రమంగా వచ్చుచుండగా మేము ఖమ్మం కోర్టులో 2022 సంవత్సరంలో దావా వేసినాము కోర్టు మా భూమి రికార్డులు పరిశీలించి సీరియల్ నెంబర్1487/2022 ద్వారా మాకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినారు. అప్పటినుండి ఆ భూమి మా స్వాధీనంలో ఉన్నది. అప్పటినుండి మాపై కక్ష పెంచుకున్న సదరు వ్యక్తి మమ్ములను ఏదో విధంగా హింస పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాడు. అప్పటినుండి మేము పోలీసులను, మండల రెవెన్యూ తాసిల్దార్, సంప్రదించినాము అయినా మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా మార్గమధ్యలో మేము ఆటోలో ఖమ్మంలో వెళుతున్న క్రమంలో వేరే గ్రామాల నుంచి కొంత మంది వ్యక్తులను తీసుకొచ్చి మాపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో మా చేను వద్దకు జెసిబి ని తీసుకెళ్లి చేను చుట్టూ ఉన్న చెట్లను కూడా బాగు చేయడం జరిగింది మాకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్కు రాగా మహిళని అని కూడా చూడకుండా ఎస్సై మాతో దురుసుగా ప్రవర్తించిందని బాధితురాలు తెలపడం జరిగింది. మండల తాసిల్దారు నాకు ఫోన్ చేసి మీరు మండల్ ఆఫీస్ కి వచ్చి సెటిల్ చేసుకోకపోతే హట్యా నాయక్ నేను భూమి పట్టా చేస్తానని నన్ను ఫోన్ లో బెదిరించడం జరిగిందని బాధితురాలు చెప్పడం జరిగింది . నా భూమి నాకు రాకుండా చేస్తూ నా భూమి పైకి నన్ను వెళ్ళనీయకుండా చేస్తూ రౌడీలతో మాపై దాడి చేస్తూ మా కోర్టులో ఉన్న మాభూమిని అక్రమంగా ఆక్రమించుకొని మాపై పలుదపాలుగా దాడులుగా దాడులకు దిగుతూ మమ్ములను వేధిస్తున్నారని మాకు ఎక్కడ న్యాయం జరగకపోగా మీడియాను ఆశ్రయించవలసి వచ్చిందని బాధితురాలు బోడ హేమ తమ ఆవేదనను వ్యక్తం చేశారు,



## ప్రభుత్వ ఆసుపత్రిని లో ఆర్టిఐ కమిషనర్. పి వి శ్రీనివాస్. తనిఖీలు

తిరుమలాయపాలెం. ప్రజా గొంతుక న్యూస్ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఆర్టిఐ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆస్పత్రి సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్పుకోవాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వారికి కావలసిన సమాచారం అందించాలని ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశారు. వారి దగ్గరికి రెండు ఆర్టిఐ ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని వారికి సమాచారం ఇచ్చామని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారన్నారు.ప్రజలకు సకాలంలో సమాచారం అందేలా చూడటానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు.



### ఘనంగా కుమ్మరుల ఆధ్వర్యంలో

## శ్రావణమాస బోనాలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నీ తంగడపల్లి రోడ్ లో ఉన్న బంగారు కట్ట మైసమ్మ తల్లికి ఆదివారం రోజున తంగడిపల్లి గ్రామ కుమ్మరి పరిధిలోని కుమ్మరి సంఘం మరియు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాలివాహన మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాసు, తాడూరి పరమేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వము బోనాలను కుండలోనే తీసే విధంగా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా అమ్మవారి ఆలయాలలో పూజారులుగా ఉండే విధంగా జీవోను తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం (బిగ్ బజార్), ప్రధాన కార్యదర్శి సిలువేరు శ్రీకాంత్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు సిలువేరు యాదేశ్,గౌరవ సలహాదారులు సిలువేరు నరసింహ, సంఘం పెద్దలు సిలివేరు యాదయ్య, ఊశయ్య, కృష్ణ,శంకరయ్య, నరసింహ, జంగయ్య, బిక్షపతి, గాలయ్య, ముత్యాలు, సత్యనారాయణ, పెంటయ్య, శివ, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఆర్మూర్ లో కాంగ్రెస్

## కార్యకర్తల సమావేశం

కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ నిజామాబాదు జిల్లా 03-08-2025నిజామాబాదు జిల్లా ఆర్గుల్ లోని పి. వి ఆర్.ఫంక్షన్ హాలులో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు, పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, మంత్రి శ్రీమతి సీతక్క. ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి గారు, భూపాతి రెడ్డి. తోట లక్ష్మీకాంత్.మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ వెంకట్ గారు, కార్పొరేషన్ చైర్మన్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠ రామ స్వామికి దేవస్థానానికి శాశ్వత రోడ్డు



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):శివన్నగూడ పరిసర గ్రామాలలో ఆనుకొని ఉన్న ప్రముఖ పురాతన పుణ్యక్షేత్రం, శ్రీరాముని పాదం పెట్టిన పుణ్యభూమి, దేవదాయ ధర్మదాయ శాఖశ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో దేవస్థానం కు వెళ్లేందుకు ఉన్న దారి రిజర్వాయర్ మునిగిపోతున్నందున దేవస్థానం చైర్మన్ శ్రీ రాపోలు యాదగిరి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిదృష్టికి రిజర్వాయర్ మునిగిపోతున్న దేవస్థానం రోడ్డు, అభివృద్ధి పనుల గురించి తెలియజేయగానే ఈరోజు ఉదయం 9 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శివన్నగూడ పైలాన్ వద్ద ఆగి దేవస్థానానికి శాశ్వత రోడ్డు మార్గం , బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తానని దేవస్థానం చైర్మన్, %ఁ% పాలకవర్గానికి, శివన్నగూడెం పరిసర గ్రామాల ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్, మర్రిగూడ మాజీ జెడ్పిటిసిమేతరి యాదయ్య దేవాలయ ధర్మకర్తలు చిట్యాల రంగారెడ్డి, ముడిగ నరసింహ యాదవ్, మోర నరసింహ ముదిరాజ్, అయితగోని వెంకటయ్య గౌడ్, గ్రామస్తులు ఇరుగదిండ్ల సత్తయ్య, పేరుమల చంద్రయ్య, పాల్గొన్నారు.



## స్నేహానికన్నమన్న లోకాన లేదురా.

### అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 03: మెదక్ జిల్లా. శివంపేట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య ముగిసిన చిరిగిపోని స్నేహం వీరిది. ఐక్యమత్యంగా ఉంటూ సమాజానికి వితౌదిక సాయం చేయాలని కాంక్ష ఆ స్నేహితులది. బడిబాట నుంచి బాల్యమిత్రుల ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. శివంపేట మండలం ఉన్నత పాఠశాలలో 1998 -1999 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులందరూ కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఉండడానికి ఏం కావాలి. డబ్బుంటే కుదరదు. మనిషి సంతృప్తిగా ఉండాలంటే ఏం కావాలి. విజయం దక్కితే సరిపోదు తన జీవితం పరిపూర్ణం కావాలంటే కుటుంబం ఒకటే చాలదు. మరి ఇంకేం కావాలి. తన సంతృప్తి సంతోషం సంపూర్ణత అన్నిట్లోనూ లోటు లేకుండా ఉండాలి అంటే నేను కావాలి. తన సుఖ దుఃఖాలతో తోడుండేందుకు విజయాన్ని పంచుకునేందుకు కుటుంబంల కలిసి ఉండేందుకు ఓ మిత్రుడు కావాల్సిందే.ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు ఆరోగ్యంతో పాటు జీవితంలో కావలసినవి కోరుకున్నవి ఎన్ని దక్కిన కూడా మన పక్కన ఓ మిత్రుడు లేకపోతే బతుకు అంపషాయాల భారంగా మారిపోతుంది ఆ స్నేహం గురించి కొత్తగా చెప్పుకునేందుకు ఏముంది? స్నేహం విలువ జీవితం మీద దాని ప్రభావం ఎంతగానో ఉంటుందని అన్నారు. స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరసింహం, జై సింగ్, రాజు, శ్రీధర్ రెడ్డి ,అనిల్ ,సత్యనారాయణ, మహేష్ ,నాగేష్ మల్లేష్ ,కిరణ్ పెంటయ్య ,నవీన్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులను

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్ పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని, ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గపర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందని రామకృష్ణ అమ్మ నాన్న ల అనారోగ్య కారణాలతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకులు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి తెలియజేశారు వెంటనే స్పందించి ముజాహిద్పూర్ గ్రామానికి వచ్చి వారిని పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించి హాస్పిటల్ ఖర్చులు తనే భరిస్తానని హామీ ఇచ్చి ధైర్యం కల్పించడం జరిగింది, అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు, వారితోపాటు ఈ కార్యక్రమంలో, కుల్కచర్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సారా శ్రీనివాస్, ముజాహిద్ పూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసని పెంటయ్య, వికారాబాద్ జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు పోమల అనంతయ్య, మాజీ ఎంపీటీసీ పులింగ వెంకటేష్, శ్యామ్ రావు, మాజీ వార్డ్ మెంబర్ చిట్యాల వెంకటయ్య, అంజిలయ్య, కే రాజు, చంద్రశేఖర్, వినోద్, సందని రామకృష్ణ, గుండ రాజు, కె గణేష్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



### లింగంపల్లి లో ఘనంగా

## నల్లపోచమ్మ బోనాల ఉత్సవాలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 03 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం, శ్రీ మహంకాళి తల్లి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని, బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగం అనిరుద్ యాదవ్, గడ్డం రవి కుమార్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, మేకల కృష్ణ, బియ్య మల్లేష్ గౌడ్, రిపోర్టర్ ప్రణయ్ ముదిరాజ్, నాయకులు మరియు కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 04 ఆగస్ట్ 2025

# 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ ....

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

## ధర్మపురి లో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు మంజూరు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

ఆదివారం ధర్మారం మండలంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, లతో కలిసి 45 కోట్ల 15 లక్షలతో నిర్మించే ఐటీఐ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 1092 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమర్థత మారు పేరు తుమ్మల నాగేశ్వర రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులుగా రావడం అదృష్టమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు.ధర్మపురి నియోజకవర్గానికి తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1984 లో ఎన్.ఎస్.యూ.ఐ నాయకునిగా 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని, పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి గా నేడు లక్ష్మణ్ ఉన్నారని , ఆయన కోరిన ప్రతి అంశం పూర్తి చేస్తామని అన్నారు. ధర్మపురి నియోజకవర్గం సమీపంలో గోదావరి నది పారుతున్నా ఇక్కడ ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని అన్నారు. బోమ్మరెడ్డి పల్లి గ్రామం దగ్గర మైనర్ కాల్వ పెండింగ్ పనుల పూర్తి 5 కోట్ల రూపాయల, ఎస్సారెస్పీ స్టేజి 1 మేడారం లింక్ కేనాల్ పూర్తి చేసేందుకు 3 కోట్ల 26 లక్షలు, యశ్వంత్ రావు పూర్ చెరువు పూడికతీత పనులకు అవసరమైన నిధులు, ధర్మారం లో ఉన్న 6 లిఫ్ట్ నిర్వహణ, మరమ్మత్తు పనులకు 82 లక్షలు, అక్కెపల్లి లిఫ్ట్ పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రాంతంలో అదనంగా 9600 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 19480 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు.

దేశంలో ఎక్కడా కూడా 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్త నుంచి మంత్రి వరకు స్థానిక లక్ష్మణ్ కుమార్ ఎదిగారని అన్నారు. ధర్మపురి అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులు మంజూరు చేస్తామని అన్నారు. గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెడ్తున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిల, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకుర్తుటానని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. వరి, పత్తి, మిర్చి పంటలతో రైతులకు నష్టం వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దేశం లక్షల కోట్లు ఖర్చు చేసి ఆయిల్ కొంటున్నామని, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందని అన్నారు. మహిళలు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం చేస్తే 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గురుకులాలో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. మంత్రులను కోరిన వెంటనే సమయం అందించారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో తనకు లీడ్ ధర్మారం మండలం ఇచ్చిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను నిర్మిస్తామని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చి తప్పారని, అసెంబ్లీ లో మాజీ సీఎం కేసిఆర్ సైతం ప్రకటించారని అన్నారు. మా ప్రాంతం నుంచి నీళ్ళు ఇతర ప్రాంతాలకు తరలించారని, ఇక్కడ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసినప్పటికీ పనులు చేయలేదని అన్నారు.

ధర్మపురి ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని పోరాటాలు చేస్తే గత ప్రభుత్వాలు అణిచివేసాయని అన్నారు. వ్యవసాయం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ 10 లక్షల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముత్తునూరు లిఫ్ట్ మోటార్లు కాలిపోయాయని, 82 లక్షలు మరమ్మత్తు కోసం మంజూరు చేయాలని, 1200 ఎకరాల ఆయకట్టు నీరు వస్తుందని అన్నారు.

బొమరెడ్డిపల్లి కాల్వ 60 శాతం పూర్తి చేశామని, 7 నుంచి 8 కోట్ల మంజూరు చేస్తే 8 గ్రామాలకు నీరు అందుతాయని అన్నారు. ఎస్సారెస్పీ మేడారం అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు. యశ్వంతరావు పేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేయాలని అన్నారు.

గత ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయలేదని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ డి.వేణు, పెద్దపల్లి ఆర్.డి.ఓ బి. గంగయ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు.

అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు.

రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మూరు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు.

ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు ఆందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు.

గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు.

గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు.

దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు , ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు.

రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 03 (ప్రజాగొంతుక) : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. 1 కోటి 59 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మై హోమ్ జ్యువెల్ వెనుక గేట్ నుండి హుడా కేఫ్ వద్ద గల కేకేఎస్ బేకర్స్ వరకు గల మంజీర రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మంజీర రోడ్డు సమస్య కు నేటితో పరిష్కారం లభించింది అని నాడు 40 కోట్ల రూపాయల తో మంజీర మంచి నీటి పైప్ లైన్ పునరుద్ధరించడం జరిగిందని పాత పైప్ లైన్ వలన లీకేజ్ ల వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినయి అని, మంచి నీరు వృధా కావడం వలన పాత పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది అని, సుమారు 7 %ఖఎ% ల మేర పైప్ లైన్ మార్చడం జరిగినది అని, పైప్ లైన్ పూర్తయిన తర్వాత ఇప్పుడు ప్రజల సౌకర్యార్థం 1 కోటి 59 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగినది అని, చుట్టూ పక్కల కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హఫీజ్పేట్ డివిజన్ శేరిలింగంపల్లినియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.

### మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో

# రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 03 (ప్రజాగొంతుక) : మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్, నడిగడ్డ తాండలో గడిచిన 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్తూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాండలో మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇండ్ల నిర్మాణం, రైతులకు ఆర్థిక సహాయాల గురించి అంతేకాకుండా రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరా మెరుగుదల, రైల్వే అభివృద్ధి, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి,బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి మౌలింగా సదుపాయాల గురించి ప్రజలందరూ అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలు, నాయకులను కోరుతున్నానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కావున రాష్ట్ర పార్టీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లలో అమ్మ పేరుతో చెట్టు నాటి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, నాగులు గౌడ్, మణి భూషణ్, లక్ష్మణ్, పట్టాభిరామ్, గణేష్, మనోహర్, చందు, రఘు, శివారెడ్డి ,శ్రీనివాస్, సురేష్, ప్రభాకర్ రెడ్డమ్మ సుగుణ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించదా?



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించదా అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రశ్నించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామంలోని 11వ వార్డులో నెలకొన్న సమస్యలను గ్రామస్థులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఖమ్మం రోడ్డుగల ఎస్సాఆర్ ఫంక్షన్ హాల్ నుంచి చిరునోముల 11వ వార్డు రమేష్ హోటల్ వరకు విద్యుత్ స్థంబాలను విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల సమితి ఆధ్వర్యంలో మండల విద్యుత్ అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లామని అన్నారు. ఈ ప్రాంతంలో వైన్స్ ఉండడం వల్ల మహిళలు రాత్రిళ్లు ఇటుగా నడిచే వెళ్లాలంటే ఇబ్బందులు, ఆకతాయిల వేధింపులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సౌకర్యార్థం వారి ఇళ్లకు సిమెంట్ రోడ్లు విద్యుత్ స్థంబాలు దీపాలు ఏర్పాటు చేస్తున్నారే తప్ప నిజమైన సమస్య ఉన్నచోట సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. ఇప్పటికైనా మండల విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని సిపిఐ మండల సమితి పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బొమ్మినేని కొండలరావు తోటపల్లి ఆనందరావు ఆకెన పవన్ ఏఐవైఎఫ్ మండల నాయకులు గుంపుల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపన్‌పల్లి గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 03 (ప్రజాగొంతుక) : గోపన్‌పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్, ఎంబీసీ చైర్మెన్ జెరిపేటి జైపాల్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాదాపు మూడు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రావణ మాసం లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు. మన సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బోనాల పండుగలో పాల్గొన్న భక్తులకు అయిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు, బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు03) సూర్యాపేట: పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో షాపింగ్ కాంప్లెక్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నేను కార్యదర్శిగా ఉన్నప్పుడు 51 దుకణాలతో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించి పబ్లిక్ క్లబ్ కు నెలకు 3లక్షల రూపాయల వరకు ఆదాయ మార్గం వచ్చే విధంగా చేశామన్నారు.గత సంవత్సరం ఇదే తారీఖున కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశామని గత పాలకవర్గం చేసిన అవినీతిని తప్పిదాలను సరిచేయడానికి 6 నెలల సమయం పట్టిందని త్వరలో 365 రోజులు సూర్యాపేట పట్టణ ప్రజలకు, పబ్లిక్ క్లబ్ సభ్యులకు అందుబాటులో ఉండేలా స్విమ్మింగ్ ఫుల్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలి, పబ్లిక్ క్లబ్ ఉపాధ్యక్షుడు మద్రు హనుమంతరావు, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శెనగాని రాంబాబు, బత్తిని వెంకటేశ్వర్లు,ఫరిదోద్దీన్ అహ్మద్, పోలేబోయిన నర్సయ్య యాదవ్, గవ్వ కేశవ రెడ్డి,రాచకొండ శ్రీనివాస్, నిమ్మల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ, పబ్లిక్ సీనియర్ సభ్యులు కుమ్మరికుంట్ల లింగయ్య, వెలుగు కరుణాకర్, సంపత్,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్.... జెండా.. కార్యక్రమం



ప్రజా గొంతుక/మల్యాల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండలం మానాల గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండాను కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో పార్టీ బలోపేతం కోసం మండలంలోని అన్ని స్థానాలు గెలవడం లక్ష్యంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, సింగల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ఎడిపల్లి మల్లయ్య,మరాటి బుచ్చిరెడ్డి , శంకర్ గౌడ్ ,శ్రావణ్ ,గంగారం, ముత్తయ్య, మ్యాక లక్ష్మణ్, నరసింహారెడ్డి, గుర్రం వెంకన్న,, దిండు ప్రవీణ్, హనుమంతు, ఎండి ఇమామ్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలోని ఇందుర్తి నుండి గూడెం వైపు వెళ్లే మూలమలుపు రహదారిలో ఆదివారం రోజున రెండు బైకులు ఢీకొన్నాయి గూడెం గ్రామానికి చెందిన మామిడి సంపత్ (43) గోదావరిఖనిలో స్థిరపడ్డారు. రోజు వారి కూలీగా పని చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు. పిన తండ్రి మొదటి వర్ధంతికి హాజరై తిరిగి వెళుతున్న క్రమంలో కూతురుని పోత్కపల్లిలో ట్రైన్ ఎక్కించడానికి వెళుతుండగా ఇందుర్తి మూల మలుపు వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. చెట్లు అధికంగా ఉండటంతో రెండు బైక్ లు ఢీ కొన్న సంఘటనలో సంపత్ కి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్తితి విషమించడంతో క్షతగాత్రుణ్ణి జమ్మికుంట హస్పిటల్ కి తరలించారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.
పరిస్తితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ తరలించారు. 24గంటలు గడిస్తే గానీ చెప్పలేమని వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబం ఆ కుటుంబానికి న్యాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### సరిలేరు నీకెవ్వరు మండల వ్యాప్తంగా

# మహేష్ గుప్త సేవా కార్యక్రమాలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 03: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు,మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తాను జెడ్పీటీసీ గెలుపొందినప్పటి నుండి ఇప్పటివరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను తన సొంత నిధులతో, మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి, పార్టీలకు అతీతంగా, నిస్వార్ధంగా అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి, తీర్చడంలో తనకెవరు సాటి రారని నిరూపిస్తున్న యువ నాయకుడు పబ్బ మహేష్ గుప్తా. చిన్నవయసు నుండే ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి, రాజకీయాలకు వన్నెతెచ్చిన నాయకుడిగా చెరగని ముద్ర మండల ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తిగా మహేష్ గుప్త సుస్థిరమైన స్థానం సంపాదించుకోవడంలో అతిశయోక్తి లేదు. మండల ప్రజలకు ఆపద అని తెలిస్తే, తక్షణమే పగలు రాత్రి చూడకుండా, స్పందించే గొప్ప మనసున్న నాయకుడు మహేష్ గుప్తా, పదవి లేకపోయినప్పటికీ ప్రజల సమస్యలను తీరుస్తూ, నిరంతరం ప్రజా సేవకై పరితపిస్తున్న నాయకునిగా, మండల వ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా జెడ్పిటిసి పదవికి వన్నెతెచ్చిన నాయకుడిగా చెప్పుకోవచ్చు. పదవి ఉన్నా లేకున్నా రాబోవు రోజుల్లో కూడా మండల ప్రజల సమస్యలను తీర్చడానికి అనునిత్యం పరితపిస్తానని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

### ఆవుల మురళి కుటుంబాన్ని పరామర్శించిన

# రేణుక సోదరి వర్గీయులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం కాంగ్రెస్ నాయకులు ఆవుల గురు బ్రహ్మం సహోదరుడు ఆవుల మురళి వయస్సు (43) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా రేణుక చౌదరి ముఖ్య అనుచరులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివ్వెల కృష్ణయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బొగ్గరపు వెంకటేశ్వరరావు, ఆర్టిఐ యక్టివిస్ట్ కోయిన్ని వెంకన్న, నేరడ మాజీ నీటి సంఘఅధ్యక్షులు ఆలస్యం నరసయ్య, మరియు జవ్వాజి ఆనందరావు, దోర్నాల వెంకట రవి తదితరుల పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి అండగా ఉంటారని తెలిపినారు.

# మాదిగ జర్నలిస్ట్ లకు అండగా ఉంటాం

### వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం




ప్రజా గొంతుక ప్రతినిధి /కాజీపేట ఆగస్టు 3 :హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమా కాన్ఫరెన్స్ హాల్ యందు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహా సభ పోస్టర్ ఆవిష్కరణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా తాటికొండ రాజయ్య, పసునూరి దయాకర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొడ డిన్న లు ముఖ్యాతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్ట్ లకు అండగా ఉండడమే కాకుండా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు.జర్నలిస్ట్ లు ప్రజలకు ప్రభుత్వానికి వారదులు అని,పేదల పక్షాన పోరాటం చేయడమే జర్నలిస్ట్ ల పని అని అది ఎంతో గర్వకారణం అన్నారు.మొదటి జర్నలిస్ట్ మాదిగే నని అది జాతి కే గౌరవం అన్నారు.జర్నలిస్ట్ లు లేని సమాజాన్ని ఊహించలేమనిసమాజ మార్పులో జర్నలిస్ట్ ల పాత్ర గొప్పదన్నారు.అందులో దళిత మాదిగ జర్నలిస్ట్ లపై దాడులు, బెదిరింపులు చేస్తే కబర్దార్ అని వారికి అండగా ఉంటామన్నారు.విశిష్ట అతితులుగా పాల్గొన్నా తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్, రాష్ట్ర నాయకులు అశోక్,కరుణాకర్ లు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఐక్యతగా ఉండాలని వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సూచించారుజర్నలిస్ట్ లకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, 10 లక్షల రూపాయలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ కరీంనగర్ జిల్లా నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సందెల రాజు కోడెపాక భాస్కర్ ,పెండెల శ్రీనివాస్,హన్మకొండ విజయ్ కుమార్, చుక్క సతిష్,బొచ్చు సీను అర్షం మధుసూదన్, తుడుం రాజు అధిక సంఖ్యలో మాదిగ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.